# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం ..

**తల్లీ బిడ్డ క్షేమం, ప్రసవం చేసిన ఆర్టీసి కండక్టర్**



బస్సులో డెలివరీ అయిన మహిళ

**వనపర్తి రూరల్ ఆగష్టు 19 ప్రభాతవార్త :** గద్వాల నుండి వనపర్తికి వెళ్లే పల్లె వెలుగు బస్సు నెంబర్ 2543 కండక్టర్ జి భారతి ఈ 153073 వనపర్తికి 15 కిలోమీటర్ల దూరంలోని నాసహళ్లి గ్రామం వద్ద నిండు గర్భిణి సంధ్య భర్త రామంజి కొండపల్లి అనే మహిళ గద్వాల మండలం సడన్ గా పురిటి నొప్పులు రాగా కండక్టర్ వెంటనే ఈ విషయాన్ని డిపో మేనేజర్ కి తెలుపగా డిపో మేనేజర్ సూచనల ప్రకారం బస్సు ఆపించి బస్సులో ఎవరైనా ట్రీట్మెంట్ తెలిసిన వారు ఉన్నారా అని కనుక్కొని అని తెలపడం జరిగింది. ఒక సిస్టర్ ఉందని తెలుసుకొని ఆమె సహాయంతో మగవారిని బస్సు నుండి దించేసి బస్సులోనే ఆ గర్భిణికి డెలివరీ చేయగా ఒక బేబీ గర్ల్, మహాలక్ష్మి పుట్టినది తల్లి కూతుర్లు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారు. వెంటనే కండక్టర్ 108 కి ఫోన్ చేసి అంబులెన్స్ సిబ్బంది వచ్చి వారిని వనపర్తి హాస్పిటల్ కి షిఫ్ట్ చేయడం జరిగింది. గర్భిణీ చేసిన సాయం పై ప్రయాణికులు, ఊరి ప్రజలు ఆర్టీసి సిబ్బందిని కండక్టర్ ని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజావాణికి వచ్చినా దరఖాస్తులను

# త్వరగా పూర్తి చేయాలి:కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 19 ప్రభాతవార్త :** ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్‌తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం మొత్తం 18 ఫిర్యాదులు వచ్చాయి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో వేగం పెంచాలని సూచించారు. ఆయా శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను అధికారులకు గుర్తుచేశారు. వచ్చే ప్రజావాణి లోగా ఇప్పుడు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులు దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## ప్రజావాణి దరఖాస్తులను

# తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

**గద్వాల, ఆగష్టు 19 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ సమస్యలను పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 18 ఫిర్యాదులు అందాయని, వచ్చిన దరకాస్తులను పెండిగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రావు, ఆర్ డి ఓ రామ్ చందర్, వివిధ శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పకడ్బందీగా చేయాలి..

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రిబోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 19 ప్రభాతవార్త :** జనవరి ఒకటి, 2025తేది ఆధారంగా చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓలు నిర్వహించనున్న ఇంటింటి పరిశీలన ఆన్‌లైన్ అప్‌డేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తహసిల్దార్‌లను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025కు సంబంధించి ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటింటి పరిశీలనపై సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ మందిరంలో తహసిల్దార్‌లతో సమీక్షించారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన సందర్భంగా బిఎల్ఓలు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఓటరు జాబితాలో ఏవైనా సవరణలు ఉన్నట్లయితే వాటి వివరాలను ఆన్‌లైన్‌లో బిఎల్ఓ ఆప్‌లో చేయాలని అన్నారు. జనవరి 1,2025 క్వాలిఫైయింగ్ తేదీ ఆధారంగా చేపట్టనున్న ప్రత్యేక సవరణను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితాలో మార్పు, చేర్పులు సవరణలు చేసేందుకు అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ముఖ్యంగా బిఎల్ఓలకు వారి రిపోలింగ్ కేంద్రం పరిధిలోని మ్యాప్‌ను కలర్ ప్రింట్ అప్పగించాలని, అలాగే బిఎల్ఓలు ఓటరు జాబితా ముందుంచుకుని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మిని ట్యాంక్‌బండ్ల

# అభివృద్ధికి సహకరించండి

**జడ్చర్ల, బాలానగర్ మిని ట్యాంక్‌బండ్లకు నిధులు మంజూరు చేయండి**

**ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**జడ్చర్ల,ఆగష్టు 19 ప్రభాతవార్త :** బాలానగర్, జడ్చర్ల మండల కేంద్రానికి మిని ట్యాంక్‌బండ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్చర్ల కేంద్రంలో సర్వే నం. 477లో గల మిని ట్యాంక్‌బండ్‌కి అభివృద్ధి పనులు చేపట్టాలని, బాలానగర్ మండల కేంద్రంలోని చిన్న చెరువును మిని ట్యాంక్ బండ్‌గా చేసి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి రెండింటిని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలానగర్ మండలంలో ఉన్న మిని చెరువు మిని ట్యాంక్ బండ్‌గా మారుతుందని, దానివలన మండల వాసులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అలాగే దాంట్లో అభివృద్ధి పనులలో భాగంగా నడక మార్గాలు, జిమ్, పిల్లల కోసం ఆటస్థలం లాంటివి ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. అదేవిధంగా జడ్చర్ల కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్‌కు అభివృద్ధి పనుల్లో భాగంగా నిధులు కేటాయించి సిసి రోడ్లు, వీధిలైట్లు, జిమ్, పిల్లల ఆటస్థలం లాంటివి అతి త్వరలో ఏర్పాటు చేసి దీనిని కూడా అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే బాలానగర్, జడ్చర్ల మిని ట్యాంక్ బండ్లలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



మంత్రిని కలిసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

# అధికారుల నిర్లక్ష్యం.. అన్నదాతలకు శాపం

**రుణమాఫీకి దూరమైన 51 మంది రైతులు.. రుణాలు ఇచ్చారు పేర్లు మాత్రం నమోదు చేయలేదు**

**లిస్టులో పేరు రాకపోవడంతో లబోదిబోమంటున్న రైతులు**

**మాగనూరు,ఆగష్టు 19 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మాగనూరు మం డలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అధికారుల నిర్లక్ష్యంతో రైతులు రుణమాఫీకి దూరమయ్యారు. సొసైటీ సిబ్బంది, రుణ వివరాలు నమోదు చేయడంలో అలసత్వం వహించారు. ఫలితంగా కొంత మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ అందలేదు. అన్నిఅర్హతలు ఉన్న అధికారుల నిర్లక్ష్యమే తమను నిండా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సహకార సంఘంలో 51 మంది రైతులను ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో పెద్ద దుమారం లేచింది. సంవత్సరం రెండు సంవత్సరాలు తీసుకున్న రుణాలను ఎందుకు నమోదు చేయలేదని అధికారులు ప్రశ్నించారు. సహకార సంఘ అధికారులు సీఈఓల బదిలలీ లేకపోవడంతో సహకార సంఘ కార్యాలయంలో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. వాళ్లకు అనువుగా ఉన్న సిబ్బందిని ఏర్పాటు చేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనడానికి ఇదొక ఉదాహరణ.

## ముఖ్యమంత్రికి రాఖీ కట్టి


# సోదరభావాన్ని చాటుకున్న ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్,ఆగష్టు 19 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్‌లకు సోమ వారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి రాఖీలను కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. అనంతరం స్వీట్లు తినిపించారు.



ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజేరియన్లు

# కట్టడి చేయాలి

**సీజనల్ వ్యాధులను ప్రబలకుండా ఆరికట్టాలి...!**

**జ్వరంతో వచ్చే ప్రతి ఒక్కరి నుండి**

**రక్త నమూనాలు సేకరించాలి...!**

**ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు**

**సమన్వయంతో పనిచేయాలి...!**

**ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్**

**వ్యాధుల నివారణ పై సమీక్ష సమావేశం...!**



డాక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 19 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో ప్రైవేట్ , ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సేల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్‌లో పెట్టాలని చెప్పారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది అధికారులు పాజిటవ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుంది అనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జ్వరంతో వచ్చే ప్రతి ఒక్కరి నుండి నమూనాలు సేకరించి దయాగ్నోస్టేక్ కొరకు ఎలిజా సెంటర్ కు పంపించాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపి సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ లు అధిక సంఖ్యలో జరుగుచున్నాయని వీటిని కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కల్పిస్తుందని తెలియజేశారు. రాత్రి వేళల్లో పనిచేసే చోట ఒక కానిస్టేబుల్ ను ఉంచేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అన్నారు.

**నిబంధనలకు అనుగుణంగా**

**నూతన ప్రైవేట్ ఆసుపత్రులు ఆమోదము..**

నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు కలిగిన నూతన ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌ల, దయాగ్నోస్టిక్ సెంటర్లకు జిల్లా కమిటీ ద్వారా ఆమోదము కొత్తగా ఆసుపత్రులు, దయాగ్నోస్టిక్ సెంటర్లు, క్లినిక్‌లు, పాత వాటికి రెన్యువల్ కోరుచు ఆన్లైన్ ద్వారా పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించిది. దరఖాస్తులో నిబంధనల ప్రకారం సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలు పరిశీలించి అన్ని అర్హతలు ఉన్న వాటికి కమిటీ ద్వారా ఆమోదం తెలిపింది. నిబంధనల ప్రకారం లేని వాటిని తిరస్కరించింది. జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామాదాసు తేజావత్, డా సాయినాథ్ రెడ్డి, పి హెచ్ సి ల మెడికల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ సమావేశంలో హాజరైన ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్లు

# ఘనంగా రక్షా బంధన్..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 19, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతిలో అనుబంధాలకు, పండుగలకు ప్రాధాన్యతనిస్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి నీవు నాకు రక్షా, నువ్వు నాకు రక్షా అంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వగృహయంలో సోదరీ రామేశ్వరమ్మ ఎమ్మెల్యే అయినటువంటి తమ సోదరుడికి రాఖీ కట్టారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ఆమె సోదరి ఇందిర రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల మమతానురాగాల ప్రేమానుబంధాలను చాటి చెప్పే పండుగ రాఖీ అని, అక్కాచెల్లెళ్లు అందరు సంతోషంగా ఉండాలని, సమాజంలో సాటి మహిళలందరి మనం సోదరీమణులుగా గౌరవించాలన్నారు. అదే విధంగా రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపి దీవెనలు అందుకుంది. రాఖీ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కేంద్రాల్లోని ప్రజలకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న సోదరి రామేశ్వరమ్మ



మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి ఇందిర

**కల్వకుర్తి మున్సిపల్ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు...**

**మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం,**

**మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్**

అన్నచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అపురూప అనుబంధానికి ప్రతీక రక్ష బంధన్ అని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు అన్నారు. తనకు రక్షణగా ఉండాలని, అప్యాయతతో ప్రతి సోదరి తన సోదరుడికి రాఖీ కడుతారని వారు తెలిపారు. అందుకు ప్రతిగా సోదరి క్షేమం కోరుతూ అండగా ఉండటమే రక్షబంధన్ అర్థమని వారు వివరించారు. అక్కాచెల్లెళ్లు, అన్నతమ్ముళ్ల చేతికి కట్టే పవిత్ర బంధనం రాఖీ, ప్రేమానురాగాలను, ఒకరి పట్ల ఒకరి బాధ్యతను, రక్షణను గుర్తు చేసే పవిత్ర దారమని అభివర్ణించారు. రాఖీ పౌర్ణమిని అందరు ఆనందోత్సవాల మధ్య అత్యంత భక్తి శ్రద్ధ నిర్వహించుకోవాలని సూచించారు. కల్వకుర్తి మున్సిపల్ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**జిల్లా కలెక్టర్ సంతోష్‌కు**

**రాఖీ కట్టిన బాల సధనం విద్యార్థులు..**

**గద్వాల ఆగష్టు 19, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా బాల సధనం పిల్లలు బేటీ బచావో, బేటీ పడవో పేరు మీద తయారు చేసిన ప్రత్యేక సురాక్షా బంధన్ రాఖీలను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్‌కు రాఖీ కట్టి వారి ఆశీర్వాదాలను అందుకున్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో బాల సదనం పిల్లలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నారులు చూపించిన ప్రేమ, ఆప్యాయత నాకు ఎంతో ఆనందం కలిగించింది. వారితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం నాకు సంతోషంగా ఉందని అన్నారు. అలాగే, బాల సదనం పిల్లల చదువు, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుంది, కావున బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. ఈ సదంర్భంగా పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం చివర్లో పిల్లలు కలెక్టర్‌తో తమ అనుభవాలను పంచుకున్నారు. సంతోషంగా గడిపారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ సుజాత,డీసీపీఓ నరసింహ, సూపరింటెంట్ సుధారాణి, బాల సదనం సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ కు రాఖీ కడుతున్న బాల సధనం విద్యార్థులు

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## - ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**అచ్చంపేట, ఆగష్టు 19 ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని హైదరాబాద్- శ్రీశైలం ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘట నలో కానిస్టేబుల్ శ్రీనునాయక్ మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళితే... అచ్చంపేట మండలం బొమ్మనపల్లి శివారు తాండకు చెందిన శ్రీనునాయక్ (38) అమ్రాబాద్ మండలం దోమలపెంట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై అచ్చంపేటకు వస్తుండగా బైక్ పట్టణంలోని చెక్ పోస్టు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి శ్రీనునాయక్ కిందపడటంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటన పై అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పండుగ పూట విషాధచాయలు....**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనునాయక్

రాఖీ పర్వదినాన అందరి ఇండ్లలో పండుగ వేడుకలు నిర్వహించుకుం టుంటే... కానిస్టేబుల్ శ్రీనునాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శ్రీనునాయక్ ఇంట్లో, తాండలోకూడా విషాధచాయలు అలుముకున్నాయి. కుటుంబానికి

- మిగతా2లో..

## జోగులాంబ జిల్లాలో

# పిడుగు పాటుకు ముగ్గురు మృతి

**రెండు పశువులు మృతి**

**గద్వాల ప్రతినిధి ఆగష్టు 19 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం సాయంత్రం పిడుగు పాటుకు గురై ముగ్గురు రైతులు మృతి చెందారు. అదే విధంగా రెండు పశువులు మృతి చెందాయి. అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామంలో పిడుగుపాటుకు వేముల రాజు (40)వ్యక్తి మృతి చెందారు. వ్యవసాయ పనుల కోసం వెళ్లిన పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో పెద్ద ఎత్తున ఉరుములు, మెరుపులు తో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. వర్షం నుండి తప్పించు కునేందుకుచెట్టు కిందకు రాజు చేరాడు. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు చెట్టు మీద పడటంతో చెట్టు కాలి, చెట్టు కింత ఉన్న వేముల రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అదే విధంగా మల్దకల్ మండల కేంద్రం లో రైతు కూలి ఆదిలక్ష్మి (15) మృతి చెందారు. మరొక అమ్మాయి కి గాయాలు కావడంతో గద్వాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. కర్నూల్ జిల్లా కు చెందిన ఆదిలక్ష్మి జీవనోపాది కోసం మల్దకల్ కు వచ్చినట్లు తెలుస్తుంది. అదే విధంగా గట్టు మండలం అరగిద్ద గ్రామంలో తలారి నల్లా రెడ్డి తన వ్యసాయ పొలంలో పని చేసుకొను టుండగా పిడుగు పడి అక్కడికక్కడే పశువులు కూడా పిడుగు పాటుకు మృతి చెంది నట్లు తెలుస్తుంది. కంచుపాడు గ్రామంలో పిడుగుపాటుకు ఒక పశువు మృతి చెందింది.



ఆదిలక్ష్మి (15)



నల్లరెడ్డి (35)



రాజు (40)



మృతిచెందిన ఎద్దు

## లైబ్రరీలో సౌకర్యాలు

# మెరుగుపరచుకోవాలి

**గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని ఆదేశించిన కలెక్టర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 19 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ లైబ్రరీతో పాటు, రాంమందిర్ చౌరస్తాలో ఉన్న సెంట్రల్ లైబ్రరీలో పాఠకులకు పుస్తకాలతో పాటు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలను అందుబాటులో ఉంచా లని కలెక్టర్ విజయేంద్రిబోయి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌ను ఆదేశించారు. సోమవారం ఆమె మెట్టుగడ్డలో ఉన్న గ్రంథాలయంతో పాటు, రాంమందిర్ చౌరస్తాలో ఉన్న సెంట్రల్ లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పాఠకులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. మెట్టుగడ్డ లైబ్రరీలో స్థలం సరిపోవడం లేదని పాఠకులు, విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా. తక్షణమే పై భాగంలో ఒక షెడ్డును నిర్మించాలని సెక్రెటరీని ఆదేశించారు. రాం మందిర్ చౌరస్తాలోని సెంట్రల్ లైబ్రరీని ప్రత్యేకించి మహిళలు, చిన్న పిల్లల కోసం ఉద్దేశించినందున ఆ ఉద్దేశ్యం నెరవేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 3 సైన్స్ లైబ్రరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించాలని ఆమె ఆదేశించారు. లైబ్రరీకి వచ్చే విద్యార్థులకు అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, అలాగే కంప్యూటర్లు సైతం ఇంటర్నెట్‌తో సహా సిద్ధంగా ఉంచాలని, అప్పుడే లైబ్రరీకి వచ్చే వారికి మేలు కలుగుతుందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ శివేంద్ర ప్రతాప్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 19 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వివిధ మండలాల పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్

## ఫోటోగ్రాఫర్లను వృత్తిదారులుగా గుర్తించాలి

**అమరచింత ఆగష్టు 19 ప్రభాతవార్త :** ఫోటోగ్రాఫర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తి తారులుగా గుర్తించాలని సీనియర్ ఫోటో గ్రాఫర్ కొట్టం ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో ప్రపంచ ఫోటో గ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ గామా లూయిస్ టకూరే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఎన్నో ఏళ్లుగా ఫోటోగ్రాఫర్ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు దయనీయ స్థితిలో ఉన్నాయని ఫోటోగ్రాఫర్ల సమస్యలను పాలక ప్రభుత్వాలకు విన్నవించిన పట్టించుకోలేదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను ఇవ్వాలని వారు డామండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసులు మహేందర్ జి విజయ్ క్రాంతి శ్రీధర్, రవి శ్రావణ్ కుమార్ , జగన్, కవి, రాజు , అరుణ్, శేఖర్, వీరితో పాటు ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు.



ఫోటోగ్రాఫర్ లూయిస్ టకురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫోటోగ్రాఫర్స్

## కేటీఆర్‌కు రాఖీ కట్టిన ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్

**ఆత్మకూర్ ఆగష్టు 19 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ హైదరాబాదులోని రాష్ట్ర మాజీమంత్రి వర్యులు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల త్వరగా రామారావును ఆయన స్వగృహంలో కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని చైర్‌పర్సన్ కోరినట్లుగా తెలిపారు. అందుకు కేటీఆర్ బదులిస్తూ సోదర సమానంగా భావించి తనకు రాఖీ కట్టిన మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని చైర్పర్సన్ కోరినట్లుగా తెలిపారు. అందుకు కేటీఆర్ బదులిస్తూ సోదర సమానంగా భవించి తనకు రాఖీ కట్టిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలియజెస్తూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టేందుకు తమ వంతు పాత్ర పోషించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లుగా తెలియజేశారని మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ తెలిపారు.



కేటీఆర్ కు రాఖీ కడుతున్న ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**కొత్తకోట ఆగష్టు 19 ప్రభాతవార్త :** కొత్తకోట మండలంలోని సోమవారం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవం సందర్భంగా లూయిస్ టకురే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కోశాధికారి వంశి శ్రీను, ప్రధాన కార్యదర్శి వి బాల్ రాజ్, ఉపాధ్యక్షుడు గోపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది ఫోటోగ్రాఫర్స్ వత్తిపరంగా కెమెరానే తన జీవితంగా భావించి మనుగడ సాగిస్తున్నాడని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లను చేతి వృత్తులుగా గుర్తించాలని ఫోటోగ్రాఫర్స్‌కు సంక్షేమపథకాలు వర్తింప చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వం హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సలాం, ముజిప్, గోవర్ధన్, రాములు, రాజు, స్వామి, అంజి, భూపాల్, అల్లావుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, శేషు, ఉస్మాన్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో ఫోటోగ్రాఫర్ల దినోత్సవం జరుపుకుంటున్న నాయకులు

## సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట,ఆగష్టు 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో మూసాపేట మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బగ్గి కృష్ణయ్య అల్లుడు బగ్గి శ్రీనివాసులు గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని శ్రీనివాసులును పరామర్శించి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం గ్రామస్తులతో శ్రీనివాసులు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్

### మహ్మదాబాద్‌కు బదిలీపై వెళ్లిన గత ఏఎంఓ నరేందర్

**రాజాపూర్,ఆగష్టు 19 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల నూతన అగ్రికల్చర్ అధికారిగా నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం నుంచి వచ్చిన ప్రదీప్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు ఏడు సంవత్సరాల పాటు రాజాపూర్ మండలం అగ్రికల్చర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన నరెందర్ మహ్మదాబాద్ మండలానికి బదిలలీపై వెళ్లారు ఏడేళ్లపాటు రాజాపూర్ మండలం రైతులతో మండల అధికారులతో,పాత్రికేయులతో ఏఈఓలతో మంచి మనసుతో మెలుగుతూ వ్యవసాయ పరంగా మండల రైతుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేసిన నరెందర్ చేసిన సేవలు మరువలేనివని చెప్పవచ్చు. పంటల సాగుబడి విషయాల్లో మండల రైతులకు తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తూ రైతులకు పలు పంటల పట్ల సూచనలు, సలహాలు ఇస్తూ రైతన్నల అభ్యున్నతి కోసం మండల వ్యవసాయ అధికారిగా నరెందర్ కృషి చేశారని పలువురు రైతులు కోరుతున్నారు.



## భక్తి శ్రద్ధలతో మార్కండేయ స్వామి పల్లకిసేవ

**మూసపేట,ఆగష్టు 19 ప్రభాతవార్త :** మార్కండేయస్వామి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం భక్తులు అత్యంత శ్రద్ధతో మూసాపేట మండల కేంద్రంలో ఊరేగింపు, పల్లకిసేవ నిర్వహించారు. భక్తి సంకీర్తనలతో భజనలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూసాపేట మండల కేంద్రంలో మార్కండేయ ఆలయం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాఖీ పౌర్ణమి మార్కండేయ జయంతి జరుపుకున్నారు. ప్రత్యేకపూజలు చేశారు. ఆలయంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ, హోటల్ బాబు, శేఖరయ్య, మూసాపేట మాజీ ఎంపిటిసి శెట్టి శేఖర్, మచ్చేందర్ నాథ్, గడ్డం మహెందర్, ఎలక్ట్రిషియన్ శ్రీనివాసులు, నామాల రవి, మండ్ల కురుమూర్తి, నరేష్‌గౌడ్, చిట్టిబాబు, ఆంజనేయులు, రాజేందర్, రామస్వామి, తిరుపతయ్య,దిలీప్, ఆనంద్, నవీన్, వంశి పాల్గొన్నారు.



మార్కండేయ స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

# మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు

**దేవరకద్ర,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగు డి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించి పోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతు ల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.



అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు ముత్యాలు ఆశయాలను కొనసాగిద్దాం

### -వెల్దండ జాతిపిత బిక్కుమండ్ల ముత్యాలు 51వ వర్థంతి వేడుకలు

**వెల్దండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మహాత్ములు కొందరే పుడుతారు. పుట్టాక కొందరు మహాత్ములవుతే...మొదటి కోవ గాంధీజీ అయితే...రెండో కోవకు చెందిన వారు బిక్కుమండ్ల ముత్యాలు. అందుకే గాంధీజీ దేశానికి జాతిపిత అయితే...బిక్కుమండ్ల ముత్యాలు వెల్దండ, కల్వకుర్తి ప్రాంతాలకు జాతిపితగా నిలిచారు. అనితర సాధ్యమైన బాపుజీ బాటలో నడిచి దేశానికే ఆదర్శంగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధులు, వెల్దండ తొలి సర్పంచ్, కల్వకుర్తి తొలి సమితి అధ్యక్షులు బిక్కుమండ్ల ముత్యాలు ఆశయాలను కొనసాగించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు. గ్రామ పంచాయతీ, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బిక్కుమండ్ల ముత్యాలు 51వ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నెలకొల్పిన ముత్యాలు కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసి బిక్కుమండ్ల విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆలయంలో బిక్కుమండ్ల ముత్యాలు పేరిట ప్రత్యేక పూజలు గావించారు. అదే విధంగా గుండాల రోడ్డులోని కస్తూర్బా పాఠశాలలో ఉన్న ఆయన సమాధి వద్దకు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు విచ్చేసి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బిక్కుమండ్ల కనిపిస్తే కాల్చేస్తామని హెచ్చరించినా... వెన్నుచూపని ధీరుడు. నాటి బ్రిటిష్, నిజాం సర్కార్‌లను ఎదురించి దేశ దాస్య సృంకలాలు తెంచడానికి తెగించి పోరాడిన యోధుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో కర్నూల్‌లోని జైలులో కొద్ది రోజులు ఉన్నారన్నారు. సబర్మతి ఒడ్డున బాపూజీ ఆశ్రమానికి చేరుకొని అక్కడ గాంధీజిని కలిసి ఆయన స్పూర్తిని పొందారు. ఆ తర్వాత జీవితాంతం బాపూజీ చూయించిన ఆశయ సాధనలో నడిచారని ఆయన పేర్కొన్నారు. నిలువెల్ల స్వార్థం, బంధుప్రీతి రాజ్యమేలుతున్న సమాజంలో సేవే లక్ష్యంగా... సత్యమే మార్గంగా సొంత గూడు లేకున్నా... నిజాయితీగా బ్రతికిన మహ మనిషి ముత్యాలు అని ఆయన సేవలను కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోనే వెల్దండ గ్రామానికి మొదటగా తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఆయనకు ఉన్న 12 ఎకరాల స్థలంలో విద్యాలయాల కోసం ఉచితంగా అందజేశారు. అట్టి స్థలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయాలు నేడు విరాజిల్లుతున్నాయి. కార్యక్రమంలో నాయకులు విజయేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ క్యాసారపు వెంకటయ్య, నాయకులు పూరి వజ్రలింగం, ఎండీ.రషీద్, శంకర్, తిరుపతిరెడ్డి, మల్లయ్య, దేవేందర్, శేఖర్, సమీర్ అహ్మెద్ షేక్, గజిని శ్రీను, బుచ్చయ్య, కుమారస్వామి, బాదం పాండు, బికుమాండ్ల రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



ముత్యాలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



బికుమాండ్ల ముత్యాలు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

## వైభవంగా వెంకటగిరి స్వామి కళ్యాణం

**కొత్తకోట ఆగష్టు 19 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం నందు వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా శ్రావణ మాసంలో శ్రావణ నక్షత్రం రోజు నిర్వహించారు. పూజలు అనంతరం అమ్మవారికి మంత్రోచ్చరణల మద్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శోభయమానంగా అలంకరించి కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో జిలకర బెల్లం తదితర పూజలు అనంతరం అమ్మవారికి మంగళసూత్రధారణ జరిపించారు. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి విగ్రహాలను ఆలయం అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి కళ్యాణ మండపంలో అర్చకుల వేద మంత్రాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సింగరా ఆచార్యులు, కిట్టు స్వామి, అమిత్ స్వాములు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భూజాలపై పల్లకిని మోస్తు ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రదక్షణలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, భాస్కర్, వెంకటేష్, తిరుపతి రెడ్డి, రాజేష్, వినయ్ కుమార్, మోహన్ యాదవ్ తదితరుల కుటుంబాలు కళ్యాణంలో పాల్గొన్నారు.



పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

## ఏఐటీయుసి ఆధ్వర్యంలో నిరసన రాఖీలు : రాష్ట్ర కార్యదర్శి ధ్వజం

**ఆత్మకూరు ఆగష్టు 19 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆసుపత్రిలో పనిచేస్తుంటే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని నిరసన రాఖీలు కట్టారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లోని అడిషనల్ ఎస్పీ సీఐ ఎస్సై లకు పారిశుధ్య కార్మికులకు రాఖీలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించడంలో తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరు నెలల పాటు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అర్ధగళితో అలమటిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అంతేకాకుండా పశ్చిమ బెంగాల్‌లో ప్రాణాలు కాపాడే వైద్యురాలిపై అవమానవీయ సంఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయంగా ఆయన పేర్కొన్నారు లైంగిక దాడికి పాల్పడి హత్యగావించిన నిందితులను తక్షణమే గుర్తించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిందితులను తక్షణమే కఠినంగా బహిరంగంగా శిక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రవీదుల గుండా కలే తిరుగుతూ నిరసన రాఖీలు కట్టినట్లుగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఎండి సత్తార్, బాల్‌రాజు, మణెమ్మ ,చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.




ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఏఐటియూసీ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీకి రాఖీ కడుతున్న దృశ్యం

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఈ నెల 22న హైదరాబాదులో జరిగే ధర్నాకు భారీగా తరలి రావాలి , ధర్నా పోస్టర్ విడుదల


**అమరచింత ఆగష్టు 19 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వనపర్తి జిల్లా కార్యదర్శి, హనుమంతు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అమరచింత మండల కార్యదర్శి, కే రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఈ నెల 22న హైదరాబాదులో జరిగే ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేసి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయడం లేదని వారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఇబ్బందుల్లో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 12,000 ఇస్తామని వాగ్దానం చేసిన అమలు చేయడం లేదని,అలాగే అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు 2500, పెన్షన్ల పెంపు, ఫీజు రియంబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్ అనేక వాగ్దానాలు ప్రబుత్వం చేసి అధికారం చేపట్టిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 22న హైదరాబాదులో ఇందిరపార్క్ దగ్గర భారీ ధర్నా ఏర్పాటు చేశామని ఈ ధర్నాకు ప్రజలు భారీగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రసాద్ సామేలు బాలస్వామి భక్తి ఏసన్న తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్ విడుదల

## వీరప్పయ్య దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ

**దేవరకద్ర,ఆగస్టు 19 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ఈశ్వరవీరప్పయ్య దేవస్థానంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి సోమవారం భక్తులకు దేవస్థానంలో అన్నప్రసాద వితవిరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.అందులో భాగంగానే కరెంటు వెంకటేశ్,లక్ష్మీ దంపతులు,దాసరి అంజనేయులు,చంద్రకళ దంపతుల అధ్వర ్యంలో ఈ అన్నప్రసాద వితవిరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



అన్నప్రసాద వితవిరణ చేస్తున్న భక్తులు

## ఎంపీ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా అభిషేక్ మనుసింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. ఆదివారం నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని ఎంపీ అభ్యర్థికి పరిచయం చేశారు.




రాజ్యసభ్య అభ్యర్థికి ఎమ్మెల్యేను పరిచయం చేస్తున్న సీఎం

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి...

**వెల్దండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై పెద్దాపూర్ గ్రామ శివారులో ఆర్ఆర్ఆర్ వెంచర్ సమీపంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి నడుచుకొంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్దండ ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 36సం॥ల వరకు ఉంటుందని, ఎవరైన గుర్తిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. మృతదేహం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గాయత్రీ ధారణ



**కల్వకుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతి సంవత్సరం మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో గాయత్రీ ధారణ కార్యక్రమం నిర్వహిస్తామని మార్కండేయ సేవా సమితి సభ్యులు తెలిపారు. అందులో భాగంగా స్థానిక పద్మశాలి భవన్‌లో 41వ నూలు పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రీ ధారణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కండేయ సేవాసమితి సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక కాషాయం తలపాగాలతో పురుషులు ధరించి దేవాలయం నుంచి ఊరేగింపు కార్యక్రమాన్ని కల్వకుర్తి పురవీధుల గుండా చేపట్టారు. మార్కండేయ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## చారకొండ ఎస్ఐగా వెంకట్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** చారకొండ మండల నూతన ఎస్ఐగా వెంకట్‌రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఎన్.రాజశేఖర్ సెలవులపై వెళ్లడంతో జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి చారకొండ ఎస్ఐగా వెంకట్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తానని, మండల వాసులు సహకరించాలన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

మొదటి పేజీ తరువాయి భాగం..

పెద్దదిక్కు అయిన టువంటి శ్రీనునాయక్ మృతిచెందడంతో కుటుంబ పరిస్థితి ఆగ మ్యాగోచరంగా తయారైందని తండా వాసులు పేర్కొంటున్నారు. శ్రీనునాయక్ మృతిచెందడంతో తండా వాసులు బోరున విలపించి కన్నీంటి పర్యంతమవుతున్నారు. విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనునాయక్ కుటుంబానికి ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు అండగా నిలిచి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

## ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటా

● దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కనిమెట్టలో ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**కొత్తకోట ఆగష్టు 19 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలో ఉన్న ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటానని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో నేరుగా కార్యకర్త ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. బిఆర్ఎస్ కార్యకర్త వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో పార్టీ సభ్యత్వం ద్వారా రెండు లక్షలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉన్నాడని ఏ ఆపద వచ్చిన అక్కున చేర్చుకుంటామని భరోసానిచ్చారు. అధికారంలో ఉన్న లేకున్నా కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని మళ్ళీ మనం అధికారంలోకి వస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గుంత మౌనిక,మాజీ జడ్పీటీసీలు వామన్‌గౌడ్, విశ్వేశ్వర్,గాడిల ప్రశాంత్, కౌన్సిలర్లు తిరుపతయ్య, సంధ్య, రాములు యాదవ్, గుంత మల్లేష్, మాజీ సర్పంచ్ రాణి పరమేష్, వాకిటి బాల రాజు, మన్యం, రామచంద్రయ్య, వినోద్, చింటూ పాల్గొన్నారు.

## కోదండరాంను కలిసిన గద్వాల మోహన్‌రావు




**గద్వాల ఆగష్టు 19 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో జేఏసీగా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలను, ఉద్యోగ సంఘాలను కలుపుకొని తెలంగాణ రావడంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కోదండరాంకి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జనసేన సమితి పార్టీ ఆఫీసు నాంపల్లిలో కలిసి శుభా కాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం ఆచార కోదండరాం లాంటి ఉద్యమ నేతను, వారి సేవలను నిర్లక్ష్యం చేశారని వారికి ఎటువంటి పదవి ఇచ్చికుండా అవమానించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవి స్తుందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా అత్యున్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కే. మోహన్ రావు తెలియజేశారు.

## పరిశుభ్రతతోనే రోగాలు నివారణ



నీటి సంపులో మందులు పిచికారి చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

**లింగాల,ఆగష్టు 19 ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాలు దరిచేరవని వైద్యాధికారి శివశంకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో డ్రైనేజీ, నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఆరోగ్యశాఖ లింగాల ఆధ్వర్యంలో మందులను పిచికారి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శివశంకర్ మాట్లాడుతూ చెన్నంపల్లి గ్రామంలో ఎక్కువ జ్వరాలు వస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామంలో తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కాచి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలన్నారు. కాళ్ళు, చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకున్నప్పుడే రోగాలు దరిచేరవని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం యాదబాయి, రేణుక, ఆశ కార్యకర్తలు జ్యోతి, ప్రమీల పాల్గొన్నారు.

## న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని వెంటనే తేవాలి



విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**నారాయణపేట టౌన్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని వెంటనే తేవాలని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు పేటలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కూకట్‌పల్లి న్యాయవాది సంతోష్ కిరాయికి ఉన్న ఇంటికి వెళ్లి అక్రమంగా చొరబడి దాడిచేసిన బోరబండ ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని, విధులను బహిష్కరించాలన్నారు. కార్యక్రమూనికినాయకత్వం వహించిన ఎం.చెన్నారెడ్డి, అడ్వకేట్ ఎస్.నారాయణ,విజయభాస్కర్‌రెడ్డి, కాలేశ్వర అడ్వకేట్, రవికుమార్, వినోద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు19 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి రావుల గిరిధర్, ఐ.పి.ఎస్ వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో జిల్లా ఎస్.పిరావుల గిరిధర్,ఐ.పి.ఎస్ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలనువిని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబంధిత అధికారులుకు పలుసూచనలు చేయడమైనది. సోమవారంనాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 05 ఫిర్యాదుదారుల నుండి ఆర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్ఐ,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడోవ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండాస్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారివారి సమస్యలు చట్టప్రకారంపరిష్కరించుకోనేల, పోలీసులు ప్రజలకు మరింతదగ్గరయ్యేలా, శాంతి భద్రతలుపరిరక్షిస్తూ ముందుకుసాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్‌శాఖ పనిచేస్తుందనిజిల్లాఎస్.పిరావుల గిరిధర్,ఐ.పి.ఎస్తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూప్రతి సోమవారంప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాతృమూర్తి, మాజీ సర్పంచ్ జనుంపల్లి శశికళారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన కె.సతీష్ తండ్రి యాదగిరికి సీఎం సహాయ నిధి నుంచి వచ్చన 54 వేల రూపాయల చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా జనుంపల్లి శశికళారెడ్డి మాట్లాడుతూ ప్రజలఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల వెన్నంటి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి పేదవాడిని ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు సునిత శ్రీనివాస్ నాయక్, రాములుగౌడ్, నర్సింలు, లక్ష్మీనారాయణగౌడ్, సాయి, గొల్ల లక్ష్మీనారాయణ, సంజీవ, అనంతయ్య, రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబం, ఆనాధాశ్రమానికి ఆర్థిక సాయం



ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మండల కమిటీ సభ్యులు

**తెల్కపల్లి,ఆగష్టు 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెల్కపల్లి మండల ఫొటో, విడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అచ్చంపేట ఫొటోగ్రాఫర్ రఘు భార్య మరణించడంతో వారి కుటుంబానికి సోమవారం మండల ఫొటో విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ తరపున రూ. 7100 ఆర్థిక సహాయం, అలాగే కొల్లాపూర్ చౌరస్తాలో గల జ్ఞానమందిరం అనాధ బాలికల ఆశ్రమానికి రూ. 2200 ఆర్థిక సాయం అందజేసినట్లు మండల ఫొటోగ్రఫీ అండ్ విడియో గ్రాఫీ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసిన మండల కమిటికి బాధిత కుటుంబ సభ్యులు, ఆశ్రమ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ● శ్రీశ్రీశ్రీ వీరభద్రేశ్వర స్వామి నూతన దేవస్థానం ప్రారంభోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే



వీరభద్ర స్వామి గుడిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల, ఆగష్టు19, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఇందువాసి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరభద్రేశ్వర స్వామి నూతన దేవస్థానం ప్రారంభోత్సవం, దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ వీరభద్రేశ్వర స్వామి నూతన దేవస్థానం, దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవము ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎమ్మెల్యేకి గజమాలతో శాలువా కప్పి మెమొంటో తో ఘనంగా సత్కరించారు. పీఠాధిపతులు స్వామివారి ఆశీస్సులను ఎమ్మెల్యే పొందారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలన్నారు. దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి, శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసి, మెలిసి ఉండాలని, దేవాలయం అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారో, అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి, మెలసి, ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో గ్రామం అభివృద్ధి చెందాలన్నారు. రైతులకు అభివృద్ధి చెంది, పాడి పరిశ్రమ పరంగాఅన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలన్నారు, ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, రమేష్ నాయుడు, శ్రీధర్‌గౌడ్, జి.వేణుగోపాల్ సత్యం రెడ్డి విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసిలు రాజశేఖర్, పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులుఆనంద్‌గౌడ్, బసవరాజు గౌడ్, నర్సింహులు, రాముడు, డి.ఆర్ విజయ్, శ్రీరాములు, బజారి, మోహన్ గౌడ్, సంతోష్, రామకృష్ణ నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్యంకొండలో శ్రావణమాస విశేషోత్సవ పూజలు



స్వామివారికి హారతి ఇస్తున్న చైర్మెన్ మధుసూధన్‌కుమార్

**దేవరకద్ర,ఆగష్టు19 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసం విశేషోత్సవం పూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి అదికసంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నెల 5 నుండి మన్యంకొండలో శ్రావణమహోత్సవ పూజలు ప్రారంభం అయ్యాయి. ప్రతి ఏడాది దేవస్తానంలో శావణమహోత్సవ పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో శ్రావణమాసం పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల సెప్టెంబరు 8వరకు స్వామివారి సన్నిధిలో ఈ విశేషోత్సవాలు జరుగనున్నాయి. దేవస్థానంలో శ్రావణమాసం పూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం శ్రీ లక్ష్మీసహస్రనామార్చనపూజ, మద్యాహ్నం విష్ణుసహస్రనామార్చన, హనుమ ద్దాసుల వారి భజన పారాయణం, శాంతి హోమం, సాయంత్రం శ్రీవెంకటేశ్వరసహస్రనామార్చన, శ్రీరామ సహస్రనామార్చన, భజన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కులు తీర్చుకోంటున్నారు. కొంతమంది తలనీలాలు సమర్పిస్తున్నారు. దీంతో దేవస్థానం ప్రాంతం ప్రతి రోజు భక్తులతో కిటకిట లాడుతుంది. విశేషమాసం సందర్భంగా మన్యంకొండలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. స్వామి వారిని రకం కాల పూలు, వివిధ బంగారు ఆహరణాలతో సార్వాంగ సుందరంగా అలంకించి ఈ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొంటున్నారు

## ప్రజలు రోడ్డు భద్రత నియామాలు పాటించాలి

◆ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజ్




అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**నారాయణపేట టౌన్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని సావర్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డుభద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండా లని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కారాదన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాల నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండావాహనం నడపరాదని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీటుబెల్ట్‌ధరించాలని, వాహనదారులు మెయిన్ రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదన్నారు. టూ వీలర్స్‌పై ఇద్దరికి మించి ప్రయాణం చేయ రాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించు కోరాదన్నారు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్లను ఎక్కిం చుకోవాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని, రాస్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్‌రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ



ఆరేపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ ఆగష్టు19 ప్రభాతవార్త: ఆత్మకూరు** మండలంలోని ఆర్యపల్లి గ్రామంలో గ్రామస్తుల సమకారంతో ఏర్పాటు చేసినటువంటి సీసీ కెమెరాలను వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్ సోమవారం రోజు ప్రారంభించారు. గ్రామంలో జరుగుతున్న దొంగతనాలను అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకున్నలని లక్ష్యంతో గ్రామస్తులు విరాళాలు సేకరించి ఆరు సీసీ కెమెరాలు కొనుగోలు చేయడంతో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ ల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ఆరేపల్లి గ్రామస్తులు ముందుకు రావడంతో సోమవారం రోజు అడిషనల్ ఎస్పీ సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసుల తోసమానంగా ఉంటుందని మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు సహకరిస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలుఅందజేస్తామని అదనపుఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ పోలీసు సిబ్బంది గ్రామ ప్రముఖులు పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ

**కొత్తకోట ఆగష్టు 19 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని ఒక టవ వార్డు పరిధిలో గల టెక్కలయ్య దర్గా ఆవరణలో మున్సిపల్ నిధుల నుండి సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ నెల 25 నుండి టెక్కలయ్య దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో ఇట్టి పనులకు భక్తుల సౌకర్యార్థం దర్గా పీఠాధిపతుల విన్నపం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిణి విశ్వేశ్వర్ మున్సిపల్ నిధులు మంజూరు చేయడంతో ఇట్టి పనులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతులు వహీద్ మౌలానా ఖాద్రి పీర్ పాషా ఖాద్రిలు దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి దర్గా ఆవరణలో ఫాతేహా సమర్పించి నిధులు మంజూరు చేసిన మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్, సహకరించి పాలకమండలి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ప్రశాంత్ మున్సిపల్ కౌన్సిలర్లు కొండారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఖాజా మైనోద్దిన్, పద్మ అయ్యన్న, ఓల్గుమన్ తిరుపతయ్య, హోటల్ రాములు యాదవ్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తౌహెసీన్ వహీద్ అలీలు మాజీ వార్డు సభ్యులు ఎండి రజియొద్దీన్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి తహెర్‌బాబా, దర్గా కార్యవర్గ సభ్యులు అజీమొద్దీన్ ఖాద్రి, ఖదీర్ కాద్రి, బిఆర్ఎస్‌పార్టీ మైనారిటీ పట్టణ ఉపాధ్యక్షులు మజీద్ ఖాన్, 15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండి సాదిక్ , పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి షకీల్, 14 వ వార్డు ఉపాధ్యక్షులు జపాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై రాజు

## పండగను శాంతియుతంగా జరుపుకోవాలి

**నారాయణపేట టౌన్,ఆగష్టు19 ప్రభాతవార్త:** రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాల వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రాజు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్దలందరితో శాంతి సమూవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, మిలాద్ ఉన్ నబి పండుగలు ఉన్నం దున హిందూ, ముస్లిం ప్రజలంతా కుల మతాలకతీతంగా పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టౌన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పండగలను ప్రజలంతా సామరస్యంగా జరుపుకోవాలనిఎస్సై తెలిపారు. మత పెద్దల సలహాలు, సూచనలు స్వీకరించడం జరిగిందని పండగల సమయంలో ప్రజలంతా సంయమనం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హిందూ, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**మక్తల్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మక్తల్ మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పి. నర్సింహగౌడ్ పెద్ద కుమారుడు అమృత్‌గౌడ్ (24) తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సోమవారం నర్సింహగౌడ్ నివాసానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. అంతకు ముందు నర్సింహగౌడ్‌ను మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫోన్‌చేసి పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## నూతన వస్త్రాలయం ప్రారంభం

**కోయిల్‌కొండ,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో నూతన వస్త్రాలయాన్ని ఇక్బాల్ షాప్ అన్ని హంగులతో సోమవారం ప్రారంభమైంది. షాప్ ప్రారంభోత్సవానికి గ్రామ మాజీ సర్పంచ్ బి. కృష్ణయ్య, నాయకులు షమీం హాజరై షాపులో నూతన వస్త్రాలను కొనుగోలు చేశారు. షాప్ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాల బట్టలు సరసమైన ధరలకు మా షాపులో లభించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు నాణ్యమైన బట్టలను వివాహ శుభకార్యాలకు అందించడం జరుగుతుందన్నారు. కోయిల్‌కొండలో గత కొద్ది సంవత్సరాలుగా బట్టల షాపులను నడుపుతూ ప్రజలకు నమ్మకంగా ఉంటూ కొత్త హంగులతో బట్టల షాపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు డి.నారాయణగౌడ్, శ్యాంసుందర్, జి.కురుమయ్య, నగేష్, లక్కి లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**పెబ్బేరు ఆగష్టు 19 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో రాచ పౌర్ణమి సందర్భాన ప్రత్యేక పూజ కుంకుమార్చన నైవేద్యం కార్యక్రమాలు పెద్దికొట్ల లక్ష్మి, వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి బోనం ఎత్తి నైవేద్యం సమర్పించడం జరిగింది. కార్యక్రమాలో తొగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు సితార వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, శేఖర్, సల్లేశ్వర్, మహేష్, పూజారి బలుపాల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి బాలిక మృతి

**మల్దకల్ ఆగష్టు 19,ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలోని సోమవారం ఉరుములు మెరుపులకు షాక్ తగిలి ఆదిలక్ష్మి (15) మృతి చెందింది కర్నూల్ జిల్లా నందవరం మండలం కనకవీడ గ్రామానికి చెందిన వీరు బతుకు తెరువు కోసం ఇక్కడికి వలస వచ్చారు. మరొకరు షాక్ కలిగి స్పృహ తప్పి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి

**చిన్నచింతకుంట,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, దేవరకద్ర మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ కరుణాకర్‌గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కరుణాకర్‌గౌడ్ మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌గౌడ్ ఉన్నారు.

## మృతిడి కుటుంబానికి పరామర్శ

**గద్వాల, ఆగష్టు 19, ప్రభాతవార్త:** గద్వాల మండలం పరమాల గ్రామానికి చెందిన పెద్ద సవారన్న 75 సోమవారం నాడు మృతి చెందారు. ప్రజాసవారన్న సాంఘిక సంక్షేమ శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా. పనిచేశారు ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఆయన భార్య ముగ్గురు, పిల్లలు కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగుతున్నారు. పంమాల పెద్ద సవారన్న మృతి తీరని లోటని బీఎస్పీ రాష్ట్ర నాయకుడు పరమాల కృష్ణ అన్నారు. ఆయన మృతి పట్ల బి ఎస్పీ నాయకులు కృష్ణ సంతాపం తెలుపుతూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం సుభిక్షం

**బిజినేపల్లి,ఆగష్టు 19 ప్రభాతవార్త :** గ్రామ దేవతల ఆశీస్సులతో పోలేపల్లి గ్రామం సుభిక్షంగా ఉందని, గ్రామదేవత దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలని మాజీ సర్పంచ్ గంగారం అశోక్ కోరారు. పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో సోమవారం గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. గంగారం అశోక్ మాట్లాడుతూ పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో గ్రామ దేవతలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి సమాజం నెలకొంటుందని అందుకు అందరి సహకారం అవసరమన్నారు. గ్రామంలో మూడు రోజులపాటు వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలతో, మేళతాళాలతో, డప్పు చప్పుళ్ల మధ్య గ్రామస్తులందరూ గ్రామ దేవతలకు ప్రత్యేకపూజలు, హోమాలు నిర్వహించారు. పోచమ్మ, కర్రెమ్మ, కోటమైసమ్మ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టను చేపట్టినట్లు తెలిపారు. విగ్రహాల ప్రతిష్టలో భాగంగా సంప్రోక్షణ, బలిపీఠం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలనునిర్వహించినట్లు మాజీ సర్పంచ్ అశోక్ తెలిపారు. ప్రత్యేక పూజల్లో మాజీ ఉపసర్పంచ్ వసంత్‌కుమార్, మహేందర్, జి.వెంకటయ్య, శ్రీశైలం, భానుప్రకాష్‌రెడ్డి, కుమార్, బాల శివయ్య, కొమురయ్య, మల్లేష్, శ్రీనివాసులు, బొల్లం శివ, రాజు, శివ, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జూనియర్ చెస్ క్రీడలో రాణించిన విద్యార్థికి సన్మానం

**లింగాల,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థి అంతర్జాతీయ జూనియర్ చెస్ క్రీడలో గ్రాండ్ మాస్టర్ (అరేనా ఫిడే మాస్టర్) సాధించాడు. ఈ సందర్భంగా మా (గురుకుల బాలుర) కళాశాలలో చదువుతున్న కె. జగదీష్ అనే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి రష్యాలో జరిగిన అంతర్జాతీయ జూనియర్ చెస్ క్రీడలో పాల్గొని అరేనా ఫిడే మాస్టర్ సాధించినట్లు ప్రిన్సిపాల్ బాల స్వామి తెలిపారు. చెస్ క్రీడలో అరేనా ఫిడే మాస్టర్ సాధించిన సందర్భంగా సోమవారంపాఠశాల, కళాశాలఆవరణలో విద్యార్థికి ఉపాధ్యాయబృందంఘనంగా సన్మానించారు. ఏకాగ్రత, నిబద్ధత కలిగి చెస్ నైపుణ్యాలు ప్రదర్శిస్తూ అరేనా మాస్టర్ ఫిడే బిరుదు పొందారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్ర మంలో పిడి ఎ. వెంకటేశ్వర్లు, పీఈటి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా టెస్టులు

**వనపర్తి టౌన్ ఆగష్టు19 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ ప్రాంతంలో పీర్ల గుట్ట యూ.పీ.హెచ్ పరిధిలోని తిరుమల కాలనీలో కుమార స్వామి జిల్లా ఏ ఎం ఓ ఆధ్వర్యంలో జిల్లా ఎ ఎల్ ఓ టీమ్ సందర్శించి ఆల్ఫాసైఫర్ మైత్రిన్ దోమల నివారిణి పిచికారి మున్సిపల్ సిబ్బంది ద్వారా ప్రతి ఇంట్లో పిచికారి చేయించడం జరిగింది, ఈ సందర్భంగా ఏ ఎం ఓ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల నుండి మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు మలేరియా వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా ఇండ్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి, వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క రాములు, ఏ ఎల్ ఓ సభ్యులు ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



ప్రజలకు మలేరియా టెస్టులు చేస్తున్న వైద్య సిబ్బంది

## పోలీస్ స్టేషన్‌కు చేరిన గణపసముద్రం మరమ్మత్తు పనుల పంచాయితీ

●రెండు కోట్ల రూపాయలు వసూలు చేశారని వాట్సాప్ వైరల్



పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాల వారు విమర్శలు చేసుకుంటున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కాకతీయుల కాలంలో నిర్మించిన సప్త సముద్రాలలో ఒకటైన గణపసముద్రం మరమ్మత్తు పనుల పంచాయతీ పోలీస్ స్టేషన్ కు చేరింది. అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు రెండు కోట్ల రూపాయలు వసూలు చేశాడని వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతుంది వివరాలు ఇలా ఉన్నాయి గణపసముద్రంలో రిజర్వాయర్‌గా మార్చడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 47 కోట్ల నిధులను మంజూరు చేసింది దీంతో అప్పట్లో పనులు ప్రారంభించారు. ఎనిమిది నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మరమ్మత్తు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు తమకు గుడి విలుగా రెండు కోట్లు ఇవ్వాలని డామండ్ చేశాడని చేసేది లేక సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపి వేసి వెళ్లిపోయాడు రెండు నెలల క్రితం తిరిగి చెరువు కట్ట పనులు ప్రారంభమయ్యాయి దీంతో గర్భసముద్రంలో ఉన్న ఒండ్రు మట్టిని తరలించడానికి కరివేన ప్రాజెక్టుకు చెందిన ఏ వి ఆర్ కన్స్ట్రక్షన్ ప్రసాద్ కన్స్ట్రక్షన్ సూచి కన్స్ట్రక్షన్ ఎకరాకు మూడు లక్షల 5000 చెల్లించే విధంగా మాట్లాడుకుని ఉండును మట్టిని తరలించడం మొదలుపెట్టారు. ఒకే వర్గానికి చెందిన వారి భూముల్లో ఒండ్రు మట్టిని తరలించి నిలిపివేశారు. దాంట్లో కొంతమందికి చెందిన భూములలో ఒండ్రు మట్టిని తరలించి వారికి డబ్బులు చెల్లించలేదు ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీకి చెందిన ఓ కార్యకర్త ఒండ్రు మట్టి తరలింపులో అనేక అవకతవకలు జరిగాయని ఎకరాకు ఒక్కో రైతుకు ఇచ్చే మూడు లక్షలు 5000 కన్నా పొదరు కాంట్రాక్టర్‌తో అదనంగా రెండు లక్షల నుంచి మూడు లక్షలు వసూలు చేస్తున్నారని చెరువు కట్ట మరమ్మత్తుకు సైతం రుండు కోట్లు వసూలు చేశాడని ఘణపురం మండల గ్రూపులో మెసేజ్ పెట్టడంతో గత ఐదు రోజులుగా గ్రామంలోని గ్రూపులో ఒకరిపై ఒకరు అధికార పార్టీకి చెందిన వారితోపాటు ప్రతిపక్ష పార్టీలు వారు విమర్శలు చేసుకోవడం మొదలుపెట్టారు. గతంలో ఉంటూ మట్టిని తరలించిన రైతులు వాట్సాప్ లో వచ్చిన విషయమై గ్రూపులో పెట్టిన గ్రామానికి చెందిన అనిల్ కుమార్ ఇంటికి పలువురు వెళ్లడంతో తనపై దాడి చేయడానికి కొంతమంది రైతులు తన ఇంటి పైకి వచ్చారని సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన దాదాపు 50 మందికి పైగా యువకులు రైతులు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఓ దశలో తోపుకున్నారు మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ ,మాజీ సర్పంచ్ వెంకటరమణ, స్థానిక ఎస్సై రామకృష్ణ ,ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి ఇకముందు ఇలాంటి మెసేజ్ లు పెట్టవద్దని సర్ది చెప్పి పంపించారు.

## 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

●గద్వాల అదనపు కలెక్టర్ శ్రీనివాస్



ఓటరు జాబితాపై సమీక్ష చేస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**గద్వాల ప్రతినిధి, ఆగష్టు 19,ప్రభాతవార్త:** 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటరు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం ఐడిఓసిలోని తమ ఛాంబర్ లో ఓటరు జాబితాపై తహసీల్దార్లతో సమా వేశం నిర్వహించారు. ఈసందర్భం గా జిల్లా ఆయన మాట్లాడుతూ, 2025, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. షెడ్యూల్ ప్రకా రం కార్యాచరణ చేసి ఓటరు జాబిత సవరణ పూర్తి చేయాలన్నారు. ఈ నెల 20 నుండి వచ్చేఅక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని, ఇం టింటా సర్వేతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు చేపట్టాలన్నారు. వచ్చే అక్టోబరు 29న ముసాయిదాఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యం తరాలకు నవంబర్ 28 వరకు స్వీకరిస్తారని, డిసెంబరు 24 లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.వచ్చే జనవరి 6వతేదీన తుదిఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఓటరు .జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని. ఇ.ఆర్ ఓ ఎఇఆర్ఓ,సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్‌లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించివారి సూచనలు,తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయాలకు నిధులు మంజూరు చేయండి

**మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ఎంపి మల్లురవి**

**జడ్చర్ల,ఆగష్టు 19 ప్రభాతవార్త:** రాజాపూర్, కోరుకొండ మండలాలకు మండల కార్యాలయాలు మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.జడ్చర్ల నియోజకవర్గంలోని ఊర్కొండ మండల కార్యాలయం, రాజాపూర్ మండల కార్యాలయం కొరకు రూ.32 కోట్ల నిధులుమంజూరు చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపి డా.మల్లు రవి, జడ్చర్ల ఎమ్మెల్యేజనుంపల్లి అనిరుధ్‌రెడ్డిలు కోరారు.కార్యాలయాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు పాలన మరింత చేరువవుతుందని, మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని కోరారు. ప్రజలకు పాలన మరింత చేరువ చేసేందుకు కార్యాలయాల ఏర్పాటుకు నిధులు త్వరితగతిన మంజూరు చేయాలనికోరారు.వారివెంట ఎమ్మెల్యేలువీర్లపల్లి శంకర్,రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ శివసేనరెడ్డి ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**వనపర్తి టౌన్ ఆగష్టు 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వనపర్తిని పట్టన ఫోటోగ్రాఫర్స్ పాలిటెక్నిక్ ఆవరణం దగ్గర చేరుకొని సోమవారం నాడు 10 గంటలకు ఫోటోగ్రఫీ పీతామముడు లూయిస్ టకురె చిత్రపటానికి పూలమాలవేసి ఫోటోగ్రాఫర్స్ ఐక్యత శ్లోకాలు చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి అక్కడినుండి గాంధీ చౌక్ గాంధీ విగ్రహాని, చేయూత అనాధ ఆశ్రమం చేరుకొని ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణంలో ఉన్నటువంటి సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి వనపర్తి పట్టణ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాము. ఈ సంవత్సరం కూడా చేయూత ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమాలు జరుపుకుంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి సహకారాలు లేవు కాబట్టి ఇప్పటికైనా ఫోటోగ్రాఫర్లపై ప్రభుత్వం చొరవ చూపి వారికి సబ్సిడి లోన్లు ఇస్తే చిన్నపాటి వీడియో , ఫోటో కెమెరాలో కొనుగోలు చేసి వారి జీవనం కొనసాగించే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలి ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు స్వప్న ఫోటోస్టూడియో రవి, లతీఫ్ ఫోటోస్టూడియో ,రఫీ ,మమత స్టూడియో జబ్బర్ ,స్వాతి ఫోటోస్టూడియో ,శ్రీనివాసులు ,నిర్మల ,మరి పట్టణ అధ్యక్షులు రాము ,కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు యాదగిరి, కోశాధికారి బాలు ,శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నజీర్ ,నిరంజన్ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్యామ్ లాల్ యాదవ్, ఈ నిరంజన్ రఫీ ముఖ్య కార్యక్రమంలో చాలామంది సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్

# ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

●ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు19, ప్రభాతవార్త:** అన్నాచెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తోంది రాఖీ పండుగ. రాఖీ కట్టి తోబుట్టువులు ఆశీర్వచనాలు తీసుకోవడం అనవాయితీగా వస్తోంది. విధుల్లో భాగంగా ఉన్న అధికారులు ఇండ్లకు వెళ్లి తమ తోబుట్టువులతో రాఖీలు కట్టించుకోకపోవడంతో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు తమ తోటి పురుష ఉద్యోగులకు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు పొంది రాఖీ పర్వదిన వేడుకలు నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీగైక్వాడ్ వైభవ్‌రఘునాథ్ మహిళా హోంగార్డురాఖీ కట్టితమ ఆత్మీయతను చాటుకున్నారు.ఎస్పీకిరాఖీకట్టడంతోమహిళా హోంగార్డును ఆశీర్వదించారు.

**గద్వాల ప్రతినిధి ఆగష్టు19 ప్రభాతవార్త:** రాఖి పౌర్ణమి సందర్భంగా సోమవారం బాల సదనంచిన్నారులు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుకి రాఖి కట్టారు. చిన్నారులు తాము స్వయంగ తయారు చేసినా క్రాఫ్ట్ వర్క్ డిజైన్ లను అందజేసి ఎస్పీ ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్నారులు చూపించిన ప్రేమ, ఆప్యాయత, ఏలాంటి కల్మషం లేని చిరునవ్వులు తమకు ఎంతో ఆనందం కలిగిస్తాయని, వారితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం తమకు సంతోషంగా ఉందన్నారు. జిల్లా లో ఆదరణ పొందనీ చిన్నారులను ప్రతి సంవత్సర స్మైల్, మస్కాన్ ఆపరేషన్స్ చెప్పట్టి గుర్తించి చేరదియ్యడం జరుగుతుందని, బాల సదనంలోచదువుతున్న చిన్నారులకు పోలీస్ శాఖ తరుపున సహాయ సహకారాలుఎల్లపుడూ ఉంటాయని, చిన్నారులుకూడా శ్రద్ధతో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేసి చిన్నారుల విద్య వివరాలు, వారి ఆక్టివ్ స్వభావాలు, సెమీ ఆర్ఫన్ చిన్నారుల కుటుంబాల పరిస్థితులను బాల సదనం అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుజాత, డీసీపీఓ నరసింహ, సూపరిండెంట్ సుధారాణి,బాల సదనం సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్,ఆగష్టు19 ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికంరెడ్డి తమ్ముడు టిపిసిసి మెంబర్ చిట్టెం అభిజయ్‌రెడ్డికి రాఖీ కట్టి స్వీట్ తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్యబంధాలను బలోపేతం చేసే పండుగ రాఖీ పండుగ అన్నారు.

**నారాయణపేట టౌన్,ఆగష్టు19 ప్రభాతవార్త:** అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల మధ్య ఆప్యాయత ఎన్నాళ్లైనా చెక్కు చెదరకుండా ఉండే బంధమే రక్షాబంధన్. సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలను నారాయణపేట పట్టణంతో పాటుమండలంలోని ఆయాగ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నా చెల్లెలు, అక్కాతమ్ముళ్లు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు.

**గద్వాల ప్రతినిధి, ఆగష్టు19, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా జడ్పి మాజీ చైర్మన్ సరిత తన క్యాంప్ కార్యాలయంలో పట్టణ, వివిధ మండల,గ్రామాల కాంగ్రెస్ పార్టీ సోదరులకు రాఖీ కట్టి, స్వీట్లు పంచుకున్నారు.అనంతరం సరిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సోదరుల ఆశీర్వాదంతో అన్నా,చెల్లెలు, అక్క తమ్ముల అనుబంధాలు, ప్రేమాప్యాతలు ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల, వివిధ గ్రామాల కాంగ్రెస్‌పార్టీనాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి, ఆగష్టు19, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే స్వగృహం నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి సోదరీమణులు రాఖీ కట్టారు. రక్షాబందన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కా, తమ్ముళ్ల, అన్నా,చెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని, అప్యాయతల పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతిరూపం రక్షాబంధన్ పండుగను తెలిపారు.

**సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి శబండ్ల జ్యోతి తన సోదరులు గడ్డం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల్, పటేల్ ప్రభాకార్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, రాజశేఖర్, విజయ్‌లకు ,రాఖీ కట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కా, తమ్ముళ్ల,అన్నా చెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రాక్షా బందన్ అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతల పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలన్నారు. ఈ పండుగను అన్నా, చెల్లెళ్లు, అక్కా, తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకం అన్నారు.

**అమరచింత ఆగష్టు19 ప్రభాతవార్త:** అన్నా చెల్లెల ప్రేమానురాగాలకు జరుపుకునే పండుగ రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం అమరచింతలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కొండేయ ఆలయంలో భజన భక్తి కీర్తనలు తో శ్రీ మార్కొండేయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే అన్నా చెల్లి అక్క తమ్ముడు ప్రేమానురాగాలకు నిలయంగా రాఖీలు కడుతూ ప్రేమనురాగాలు చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది అనావైతిగా పద్మశాలి కులస్తుల శ్రీ మార్కొండేయ దేవాలయం నుండి అమరచింత పట్టణంలోని పలు పురవీధుల్లో భక్తులు భజన కీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు. అమరచింత మున్సిపాలిటి ప్రజలు మండల ప్రజలు ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు.

**బిజినేపల్లి,ఆగష్టు19 ప్రభాతవార్త:** అక్కా తమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగం, ఆప్యాయతకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ. అలాంటి పర్వదినాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట్లో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతనుచాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లల్లో పండగ వాతావరణం నెలకొంది. రాఖీ పండగను మండలంలోని ప్రజలంతా సోమవారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు.

**జడ్చర్ల,ఆగష్టు19 ప్రభాతవార్త:** సత్యేశ్వర సేవాశ్రమంలో రక్షాబంధన్ బాదేపల్లి పట్టణంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు సత్యేశ్వర సేవాశ్రమంలో అనాధ మానసిక వికలాంగులకు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు.

**మక్తల్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** తోబుట్టువుల మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆడపడుచులు తమ అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఆనందం పంచుకున్నారు. తమ ఇండ్లకు చేరుకున్నఅక్కా చెల్లెమ్మల పాదాలకు నమస్కరించి కానుకలు అందజేశారు.

**లింగాల,ఆగష్టు 19 ప్రభాతవార్త:** రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండగను శ్రావణ మాసంలో జరుపుకుంటారు. అన్నా చెల్లెళ్లు లేదా అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా రాఖీ ఈ పండగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్యం విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండగ. చెల్లి,అక్క తనఅన్నయ్య, తమ్ముడు మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు,తమ్మునికి కట్టేదే ఈ రాఖీ.

**తెల్కపల్లి,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో,పరిసర గ్రామాల్లో సోమవారం రాఖఖీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అక్కా, చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఉన్న ఆడపడుచులు మెట్టినింటి నుంచి తమ తల్లిగారి ఇంటికి వచ్చి తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదర భావాన్నిచాటారు. నువ్వునాకు రక్షఅంటూ పుట్టింటివారు ఎల్లప్పుడు తమకు రక్షణగా ఉండాలని కోరుతూ ఆత్మీయతను చాటుకున్నారు.

**కెటిదొడ్డి,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం రాఖీ పౌర్ణమిసందర్భంగా తమ ఇంటిలో సోదరులు సుధీర్, అర్జున్, ఆదిలకు అక్క దివ్య రాఖీ కట్టి స్వీట్లు పంచుకున్నారు. రాఖీ సందర్భంగా సోదరుల ఆశీర్వాదంతో అక్క తమ్ముళ్ల అనుబంధాలు, ప్రేమ ఆప్యాయతలు ఎప్పటికి ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు.

**వెల్దండ, ఆగష్టు19, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కా తమ్ముడు, అన్నాచెల్లెల బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగలో సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టిలు పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు.

**మక్తల్ టౌన్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** పట్టణంలో రాఖీ పండగ ఉత్సవాలుఘనంగా జరుపుకున్నారు.తోబుట్టువులైన అన్నలకు చెల్లెళ్లు,తమ్ముళ్లకు అక్కలురాఖీలు కట్టిశుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పరిసరప్రాంతాల్లో వెలసిన దుకాణాలకిటకిటలాడాయి. అన్నా చెల్లెళ్లుఒకరికొకరుఆత్మీయతతో శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు.

**వీపనగండ్ల ఆగష్టు 19 ప్రభాతవార్త:** అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని తెలిపేది రాఖీ పండుగ ఈ పండుగ అనుబంధాన్ని పెంచుతూ బాధ్యతను గుర్తుచేస్తూ రాఖీ పండుగ సందర్భంగా ఆడపిల్లలు వారి యొక్క అన్నలకు తమ్ముళ్లకు రాఖీలు కట్టుకుంటూ సంబరాలు నిర్వహించుకుంటున్నారు. సోమవారం నాడు రాఖీ పౌర్ణమి నీ ఆడ పిల్లలు ఎంతో ఆప్యాయత అనురాగాలతో రాఖీ పండుగను జరుపుకొని రాఖీలు కట్టుకున్నారు. సదూరు ప్రాంతాల నుండి ఆడ పిల్లలు వచ్చి వారి యొక్క అన్నల దీవెనలను పొందుతున్నారు. వీపనగండ్ల మండలంలో వివిధ గ్రామాలలో ఈ పౌర్ణమి పండుగ ఒక పండుగ మాదిరిగా ఆడపిల్లలు నిర్వహించడం బాధ్యతగా అను కుంటున్నా దని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాఖీ అనేది సొంతం అన్నా చెల్లెలు కాకుండా వివిధ వర్గాల మగపిల్లలు ఆడ పిల్లల రాఖీలుకట్టివారి యొక్క ప్రేమ ఆప్యాయతలను పంచు కుంటున్నారు. ఈ పండుగ విశిష్టతను తెలుసుకొని గుర్తు చేసుకు న్నారు. చిన్న పిల్లల నుండి మొదలు పెద్దవారి దాకా రాఖీలు కట్టుకొని ఆనందాలతో స్వీట్లు పంచుకున్నారు.

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

**మహబూబ్‌నగర్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఫొటో అండ్ విడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫొటో భవన్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. పట్టణ గౌరవ అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యవర్గ సభ్యుల సమక్షంలో మన ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ బ్రెయిలీ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజి యాదవ్, సెక్రెటరీ రవికుమార్, ట్రెజర్ గోపాల్, నరసింహ, హరీష్,సుధమ్, గోపి, ప్రచారకార్యదర్శి రఘుకుమార్‌చారి, గౌరవ అధ్యక్షులు నర్సప్ప,రాష్ట్ర అధ్యక్షులు, నలిగేశి లక్ష్మి నారాయణ, నిస్రాత్, బాబా, సత్యంయాదవ్, శ్రీను, సుదర్శన్‌రెడ్డి, రమేష్, కేశవ్, నరేష్, నాని, ప్రశాంత్, మున్న, శ్రీధర్, గౌతం, సత్యం పాల్గొన్నారు.

**కొల్లాపూర్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** ఫొటోగ్రఫీ అనేది ముందు తరాలకు చరిత్రను, అభివృద్ధిని, వ్యక్తి గుర్తింపును భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి ఉపయోగపడుతుందని ఆధునిక కాలంలో మారుతున్న జీవన స్థితి గతులలో భాగంగా నేటి డిజిటల్ యుగంలో సైతం ఫొటోగ్రఫీ అనే అంశం చాలా ముఖ్యమైనదని కొల్లాపూర్ ఫొటో విడియో గ్రాఫర్ల అసోసియేషన్ సీనియర్ మెంబర్ కట్ట శ్రీనివాసులు అన్నారు. సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన కొల్లాపూర్ మున్సిపల్ టౌన్ ఎన్టీఆర్ చౌరస్తాలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించి కేక్ కట్ చేసి మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల జీవన విధానం గురించి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఫొటోగ్రాఫర్‌కు పూచీ లేకుండా వడ్డీలేనిరుణాలు ఫొటో స్టూడియోలకు ఉచిత విద్యుత్, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో తాలూకా ప్రెసిడెంట్ షబ్బీర్, సీనియర్ ఫొటోగ్రాఫర్ మహబూబ్ తాజుద్దీన్, శేఖర్, ఖయ్యూం, మక్కా చందు, మోసిన్, శ్రీనివాసులు,భవానిమూర్తి, ఆసిఫ్, సంతోష్, రైముద్దీన్, కుటుంబ భరోసా ఇంఛార్జి జాను పాల్గొన్నారు.

**ఉట్కూర్,ఆగష్టు 19 ప్రభాతవార్త:** స్థానిక వీరభద్ర ఈశ్వర్ దేవాలయం దగ్గర లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫొటోగ్రాఫర్ సృష్టికర్త జోసఫ్ నైస్ ఫోర్ నిప్స్, లూయస్ డాగురేల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉట్కూర్ ఫొటోగ్రాఫర్ మండలం అధ్యక్షుడు అశోక్‌చౌదరి, గురునాథ్, శంకర్, నవీన్ కుమార్, ప్రవీణ్‌కుమార్, ఇతర ఫొటోగ్రాఫర్లను శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, వసంత్‌కుమార్, శంకర్, అనిల్, రణవీర్ పాల్గొన్నారు.

**పెబ్బేరు ఆగష్టు 19 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ లో గడిచిన క్షణాన్ని మనం తీసుకురాలేము కానీ జ్ఞాపకాలను ఫొటో రూపంలో బందిస్తే కొన్నాళ్లపాటు మనతో ఉండిపోతాయి మధురానుభూతులు విషాద సన్నివేశాలు వెలకట్టలేని దృశ్యాలు ఇలా ఏ సందర్భంమైన ఫొటోలే మనకు జ్ఞాపకంగా నిలుస్తున్నాయి. ఆ తీపి గుర్తులు ఆ ఒక్క కెమెరాకు మాత్రమే సొంతం లైఫ్ స్టైల్ ఫొటోగ్రఫీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు స్థానిక సుభాష్ చౌరస్తాలో ప్రపంచ ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ టకూరే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పెబ్బేర్ ఫొటోగ్రాఫర్లు పాల్గొనినివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

**వనపర్తిలో:** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు స్వప్న ఫొటోస్టూడియో రవి, లతీఫ్ ఫొటోస్టూడియో,రఫీ ,మమత స్టూడియో జబ్బర్, స్వాతి ఫొటోస్టూడియో,శ్రీనివాసులు,నిర్మల,మరి పట్టణ అధ్యక్షులు రాము,కమిటీసభ్యులుఉపాధ్యక్షులు యాదగిరి,కోశాధికారి బాలు, శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నజీర్, నిరంజన్ సోషల్ మీడియా ఇంచార్జ్‌శ్యామ్‌లాల్ యాదవ్,ఈ నిరంజన్ రఫీ మజు కార్యక్రమంలోచాలామంది సీనియర్ ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ ఆగష్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రమై ఆత్మకూరులో సోమవారం రోజు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మొట్ట మొదటిసారిగా కెమెరాను కనిపెట్టిన లూయిస్‌టకూరే, గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు పాలు బ్రెడ్ లు పంపిణీ చేశారు అంతకు ముందుగా మండలంలోని సీనియర్ ఫొటోగ్రాఫర్లనుఫొటో గ్రాఫర్ సీనియర్ ఆధ్వర్యంలోగనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫొటోగ్రఫీయూనియన్ నాయకులుశ్రీరాములు ,మన్యం,తౌఫిక్ , వెంకట్,రాములు,అనిల్‌తదితరులతోపాటుగాపలువురు పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం



ఫొటో గ్రాఫర్ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ఫొటో గ్రాఫర్ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

